**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 30 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వేల : 2.00

## త్రివిధ దళాధిపతులతో నరేంద్ర మోడీ కీలక సమావేశం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం కీలక సమావేశం జరిగింది. దీనికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ హాజరయ్యారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కొన్ని నిర్ణయాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో చర్చించారు. ఇప్పుడు రక్షణశాఖతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. దీంతో భారత్ ఏదో గట్టి నిర్ణయమే తీసుకుంటోందని అర్థమవుతోంది. అందుకు తగినట్లుగానే ప్రధాని మోదీ కామెంట్స్ ఉన్నాయి.

## కమనీయం కడురమనీయం స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం



**-వైభవంగా శ్రీనివాసుడి తిరువీధి ఉత్సవం...**
**-స్వర్ణగిరికి విచ్చేయు భక్తులకు గోపృష్ట దర్శన భాగ్యం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 29 ( మన వార్త జిల్లా ప్రతినిధి)**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.మంగళవారం రోజు 5 గంటల 45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## మంచి మనసు చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి





మంచి మనసు చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి.జనగామకు చెందిన పర్శ సాయి ఆరోగ్య పరిస్థితి, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి తన దృష్టికి వచ్చిందని ఎక్స్ లో పోస్ట్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రభుత్వం వైపు నుంచి చేయగలిగిన సహాయం అందించాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితి, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి పై వివరాలు తెలుసుకుని ఆదేశించారు.ఇక సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్శ సాయి ఇంటికి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వెళ్లారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సాయికి నిమ్స్ లో వైద్య సహాయం అందించడానికి నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఇవాళ ఉదయం నుంచి సాయి తల్లి లక్ష్మి కి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. మమ్మల్ని ఆదుకోండి లేదా నా కొడుకును చంపేయండి అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. 30 ఏళ్లుగా తన కొడుకును కాపాడుకుంటున్నాను... ఇక తన వల్ల కావడం లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలని తల్లి లక్ష్మి తన బాధను చెప్పుకుంది. అయితే ఈ వీడియో వైరల్ కావడంతో వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి.తన మంచి మనసు చాటుకున్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను చంపేందుకు
# మహిళ సుఫారి




ప్రియుడితో కలిసి భర్తను చంపేందుకు మహిళ సుఫారి.సుపారీ గ్యాంగ్ సదరు వ్యక్తిపై దాడి చేయగా అతడు తీవ్రగాయాలతో బయటపడ్డాడు.విచారణ చేపట్టిన పోలీసులు భార్య, ఆమె ప్రియుడితో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. కామారెడ్డి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాజేశ్ చంద్ర వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మాచారెడ్డి మండలం ఘన్‌పూర్‌కు చెందిన సాడెం కుమార్ మెదక్ జిల్లా తుప్రాన్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 21న తన బైక్‌పై డ్యూటీకి బయలుదేరాడు.ఫరీద్‌పేట శివారులోని సోలార్ ప్లాంట్ వద్దకు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌ను అడ్డగించి ఇనుప రాడ్లతో కుమార్‌పై దాడి చేశారు. ఇదే టైంలో ఇద్దరు వ్యక్తులు కారులో అటువైపు రావడంతో నిందితులు పారిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కుమార్‌ను హాస్పిటల్‌కు తరలించారు. అతడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు.హత్యకు రూ. 15 లక్షల సుపారీ కుమార్‌పై దాడి జరగడంతో విచారణ చేపట్టిన పోలీసులు.అతడి భార్య రేణుకే, తన ప్రియుడితో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు గుర్తించారు. కుమార్ భార్య రేణుకకు, మేడ్చల్ జిల్లా అల్వాల్‌కు చెందిన, సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలో పూజారిగా పనిచేస్తున్న కాంపల్లి మహేశ్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. కుమార్ అడ్డు తొలగించుకుంటే ఆస్తిని సైతం తామే అనుభవించవచ్చని రేణుక, మహేశ్ ప్లాన్ చేశారు. ఇందుకు అల్వాల్‌కు చెందిన మహ్మద్ అశ్వాక్, ముబీన్, అమీర్, అన్వర్, మోసిన్లతో మాట్లాడి రూ. 15 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పుకొని అడ్వాన్స్‌గా రూ. 2 లక్షలు ఇచ్చారు.దీంతో సుపారీ గ్యాంగ్ ఈ నెల 21న కుమార్‌పై దాడి చేశారు. అతడు ప్రాణాలతో బయటపడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రేణుక, మహేశ్‌తో పాటు మహ్మద్ అశ్వాక్, ముబిన్, అమీర్‌ను అరెస్ట్ చేయగా, మరికొందరు పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు.నిందితుల నుంచి కారు, ఆటో, గొడ్డలి, రెండు బైక్‌లు, నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను పట్టుకున్న కామారెడ్డి రూరల్ సీఐ రామన్, ఎస్సై అనిల్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో ఏఎస్పీ బి. చైతన్యరెడ్డి పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...

SOLAR HOME
కార్తీకేయ సోలార్ పవర్
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.



ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు
5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద
లేదా రేకుల షేడ్ మీద 200-250 SFT

TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/-
మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది

1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI Union Bank of India TGB

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## మహనీయుడి ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**జైనూర్: ఏప్రిల్ 29 ( మన వార్త )** భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట నాయకురాలు ఆత్రం సుగుణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమత విశ్వనాథరావు, భీమ్ ఆర్మీ అజాద్ సమాజ్ పార్టీ అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్, దళిత సంఘం రాష్ట్ర నాయకులు భరత్ భాగ్మారెలు పిలుపునిచ్చారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ముందుగా కాశ్మీర్ లోని పాహెల్గాం లో జరిగిన పర్యాటకులపై ఉగ్ర దాడిని నిరసిస్తూ, మృతి చెందిన భారతీయుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజన ముస్లిం మైనారిటీల కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించారాన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివి పించి విద్యవంతులుగా తీర్చిదిద్దిన రోజే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సరైన నివాళి అందించినట్లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కడప హను పటేల్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, నాయకులు అంబాజీరావు, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబాసాహెబ్, కిరణ్ భూతాలే, దావనే ప్రకాష్, సుద్దాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలి



**–జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,**
**–వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్,**

**వేములవాడ , ఏప్రిల్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ద్వారా సర్వే చేసి అందించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని ఏప్రిల్ చివరినాటికి సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు భూ సేకరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ ఈ ఆర్‌బి రమణయ్య, ఈ ఈ మిషన్ భగీరథ జానకి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 11 రోజులు, రోజుకు 12 గంటల పాటు నిర్విరామంగా ఏకనామం



**మల్యాల. ఏప్రిల్ 29.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**

మల్యాల శ్రీ మఠమాంజనేయ స్వామి వారి సన్నిధానంలో నేటి నుండి 11 రోజులపాటు ఏక నామాన్ని జపించనున్నారు. ప్రత్యేకపూజల అనంతరం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అనగా 12 గంటలపాటు ఏకధాటిగా "ఓం శ్రీరామ జయరామ జయజయ రామ" అంటూ ఏక నామాన్ని పటిస్తూ స్వామివారి సేవలో తరిస్తున్నారు. కార్యక్రమంలో మిట్టపల్లి లక్ష్మీనారాయణ, గుండేటి మోహన్, సిరికొండ మల్లేశం, అభిరామ్, దీక్ష స్వాములు, భక్తులు, మాతలు పాల్గొన్నారు.

## ఈ కంపెనీ మాకొద్దు అంటూ కంపెనీ ముందు నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 29**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ఇటీవల నూతన కంపెనీ ఎమ్మెస్ ఫ్యాక్ టిక్ అనే కంపెనీ నిర్మాణ పనులు చందంపేట గ్రామ ప్రజలు అడ్డుకున్నారు, ఈ కంపెనీ మాకు వద్దంటూ నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు, ఇప్పటికే గ్రామంలో ఉన్న రసాయన కంపెనీ తో ఇబ్బందులు పడుతున్నామని మరొక కంపెనీ నిర్మాణం చేపడితే గ్రామం వల్లకాడవుతుందని నూతన కంపెనీ గ్రామానికి 300 మీటర్ల దూరంలో ఉందని, ఇప్పటికే కాలుష్యంతో గ్రామంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికే గ్రామంలో బోరునీళ్లు కలుషితం అవుతున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## అడిషనల్ ఎస్పీ కాజల్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన హైమన్ డార్ఫ్ యూత్




**జైనూర్ ఏప్రిల్ 29 ( మాన వార్త )**ఆదిలాబాద్ జిల్లా,ఉట్నూర్ అడిషనల్ ఎస్పీ కాజల్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన హైమన్ డార్ఫ్ యూత్ అధ్యక్షులు కనక వెంకటేశ్వర్ రావ్, ఆదివాసి ఆత్మ బంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ గార్ల 1944-1946 నివేదిక పుస్తకాన్ని ఆత్మీయ తతో బహుకరించడం జరిగింది.ఆదివాసి పోరాట యోధుడు కుంరం భీమ్ 1940 సం,,లో మరణం అనంతరం స్వాతంత్రం రాకముందే.. ఆదివాసుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గ్రామాలను తిరుగుతూ స్థితిగతులపై పరిశోధన నివేదిక తయారుచేసి నిజం సర్కార్ కు మరియు భారత రాజ్యాంగ రూపకల్పనలో తన నివేదికను సమర్పించిన గొప్ప మానవతావాది మానవ శాస్త్ర పరిణామ వేత్త ప్రొపెసర్ హైమన్ డార్ఫ్ పుస్తకాన్ని మర్యాద పూర్వకంగా కలిసి పుస్తకాన్ని బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రంలో మర్సు కొల జ్ఞానేశ్వర్ మాస్టర్ ఉన్నారు.

## వేసవిలో అంగన్వాడి పౌష్టికాహార సేవలు ప్రీస్కూల్ సేవలు అందుతాయి




**వేములవాడ , ఏప్రిల్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)** గర్భిణీలకు బాలింతలకు ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు వేసవి సెలవుల్లో సైతం అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎండాకాలం నెల రోజులపాటు గర్భిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా 15 రోజులపాటు ఆయాలకు 15 రోజులపాటు టీచర్లకు సెలవులు ప్రకటించారు. అంగన్వాడీ కేంద్రంలో ఒకరు తప్పనిసరిగా ఉండి నెలలో పూర్తిస్థాయి సేవలు అందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం కొదురుపాక సెక్టార్లో మరియు ఎల్లారెడ్డిపేట సెక్టార్ లో టీచర్లకి అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగింది. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టాల్సిన ప్రత్యేక కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బోయిన్పల్లి లో కొదురుపాక సెక్టార్లో శంకరమ్మ ఎల్లారెడ్డిపేట సెక్టార్లో కళావతి, జిల్లా ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా, టీచర్లు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి



**సైదాపూర్ ఏప్రిల్ 29(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లో పలు కార్యక్రమాలను ప్రారంభించిన రాష్ట్రం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ .మంగళవారం రోజు సైదాపూర్ మండలం లోని పెరుకపల్లీ, వెన్క పల్లి గ్రామాలను కలుపుతూ 3కోట్ల 47లక్షలు, మరియు పెర్కపల్లీ, దుద్దనపల్లి గ్రామాలను కలుపుతూ 3కోట్ల 47లక్షలు తో నిర్మించనున్న హైలేవల్ వంతెనకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చి హామిల ప్రకారం మండలంలో ఈ 4గ్రామాలను కలుపుతు 7కోట్లతో వంతెనలు నిర్మాణం జరుగుతాయని , ఇందుకు గ్రామాల ప్రజల సంబందాలు మెరుగు పడతాయని అలాగే గ్రామాల దూరం కూడా తగ్గటం తో పాటు అభివృద్ధి జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ పనులు తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కాంట్రాక్టర్లకు చెప్పారు. నియోజక వర్గం లో ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి కి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం రోజు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోడం లింగమూర్తి, సైదాపూర్ సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ముత్యాల మల్లేష్ యాదవ్, పెర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పాతరవేని రవీందర్, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్కేపల్లి -సైదాపూర్ మండల కేంద్రంలో భూ భారతి



**– కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సు....**

**సైదాపూర్ ఏప్రిల్ 29 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** కరీంనగర్ జిల్లా వెన్కేపల్లి – సైదాపూర్ మండలంలో భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వం ఒకటిగా నెరవేరుస్తూ వచ్చిందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈ భూభారతి అనే కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు. భూమి అంటేనే ఆత్మగౌరవం,విశ్వాసం అది వివాదానికి గురై భూపంచాయితీ లు ఏర్పడుతున్నాయి. భూ వివాదాలు పై లక్షల పిర్యాదులువచ్చాయని, భూ సమస్యల్లో ఎమ్మార్వో ను కూడా తగలబెట్టిన ఘటనలు చూసాంమని , ధరణి స్థానం లో భూ భారతి తీసుకొచ్చాం, 30 ఏళ్ల క్రితం భూమి ఎవరికైనా అమ్మితే ధరణి లో మళ్ళీ అమ్మిన ఆయన పేరే వచ్చిందని .లక్షల్లో కంప్లైంట్స్ వచ్చేవనీ తెలిపారు.గత ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థలో రెవెన్యూ వ్యవస్థ నాశనం చేసిందని . విఆర్వో వ్యవస్థ తీసేసిందని, భూమికి సంబంధించిన సమాచారం లేకుండా ధరణి చుట్టు తిరిగేలా చేశారనిఆయన మండిపడ్డారు. భూ రికార్డులు ,క్రయ విక్రయాలు గ్రామ రెవెన్యూ వ్యవస్థ పర్యావక్షించడానికి ప్రత్యేక గ్రామ రెవెన్యూ ఉద్యోగులను ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూమి ఎవరైనా కబ్జా చేస్తే జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయాలని , దేవాలయ భూములు ,శిఖం భూములు అనేక రకాల ప్రభుత్వ భూములు ఎవరైనా తీసుకొని ఉంటే ప్రభుత్వ అధికారుల దృష్టికీ తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూ భారతి ద్వారా ఎక్కడ పొరపాటు జరగకుండా పారదర్శకంగా భూ భారతి చట్టం తెచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇల్లువచ్చాయని పేదలకే ఇల్లుఇస్తున్నామని ఈసందర్భంగా తెలిపారు.గౌరవెల్లి ప్రాజెక్టు నుండి ఫేజ్ 4 ద్వారా సైదాపూర్ , చిగురు మామిడి మండలాలకు సాగునీరు అందిస్తామన్నారు. మండలంలో మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావలని వాటిని పరిష్కారం చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోడం లింగమూర్తి, సైదాపూర్ సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, ఎం.పీ.డీ.వో భూక్య యాదగిరి, ఎమ్మార్వో దూలం మంజుల, అగ్రికల్చర్ ఆఫీసర్ ఏ.ఈ.వో వైదేహి, ఎం.పి.య%శీ%. కుమారస్వామి, అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ముత్యాల మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన బసవదళ్



**జహీరాబాద్, ఎప్రిల్ 29 (మన వార్తా):** బసవేశ్వరుడి ముందస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రీయ బసవదళ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జహీరాబాద్ పట్టణం బసవ మంటపంలో జరిగిన ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొని బిపి పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బసవ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో రక్త దానం చేసిన వారికి ధ్రువ పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ గుప్త, సీనియర్ నాయకులు తులసీదాస్ గుప్త, పట్టణ మాజీ అధ్యక్షులు మొహియొద్దీన్, నియోజవర్గ ఎస్సిసెల్ అధ్యక్షులు బండి మోహన్, మహిళ నాయకురాలు పద్మజ, రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్, డాక్టర్ శరణప్ప, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సచిన్, బసవదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# గొడిగార్ పల్లి లో సీసీ రోడ్డు నిర్మాణం



**జహీరాబాద్, ఎప్రిల్ 29 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం గొడిగార్ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. 5 లక్షల రూపాయల మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రొడ్డును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సల్మా, కాంగ్రెస్ పార్టీ మొగుడంపల్లి మండల ఉపాధ్యక్షులు ఈ విఠల్ గౌడ్, నాయకులు సిద్ధయ్య, శ్రీనివాస్, జైరాజ్, బిచ్చప్ప, కృష్ణ, వైజప్ప, సామేల్, జాన్సన్, నారాయణ, గోపాల్ రెడ్డి, అంజయ్య, షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

# ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబం

**వేములవాడ , ఏప్రిల్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఓ విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య అలియాస్, పల్లె నర్సయ్య (42) అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు.నర్సయ్య కి భార్య పద్మ, కుమారుడు నిరంజన్, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కొన్ని రోజుల క్రితం వేములవాడ లొ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లొ నర్సయ్య చేరాడు. మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు మంజుల చొరవతో గ్రామస్తులు చందాల రూపం లొ కొన్ని డబ్బులు జామచేసి వైద్యం చేపించిన కుటుంబ పెద్ద ను దక్కించుకోలేక పోయమని దుఃఖ సంద్రం లొ నర్సయ్య కుటుంబ సభ్యులు మునిగిపోయారు. నర్సయ్య పిల్లలు కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయమనే రోధనలు గ్రామస్తులను కలచి వేసాయి. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు నర్సయ్య మరణించడంతో. ఆ కుటుంబం తీవ్ర దుర్భర పరిస్థితిలోకి నెట్టివేయబడింది. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ మాట్లాడుతూ, నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గొప్ప మనసున్న దాతలు, గ్రామస్తులు, కూడ ముందుకు రావాలని వేడుకుంటున్నమన్నారు. దిక్కులేనివారైన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దాతలు, సామజిక సేవకులు సహాయం అందించాలని తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**రామాయంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 29** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు,నిరుపేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా చైర్మన్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి, చెవి ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు గడ్డలు, కనదులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, అలాగే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలపై మల్లారెడ్డి హాస్పిటల్ (సూరారం) వైద్యులచే ఉదయం నుండి చికిత్సలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో కాట్రియాల గ్రామ మాజీ సర్పంచ్ శ్యాములు, బిఆర్ఎస్ నాయకులు బెల్లం శ్యామ్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా, మహేందర్ రెడ్డి. రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యం, డీలర్ శ్రీను, తిరుపతి, జీడి తిరుపతి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మూతపడిన బార్ లకు డ్రా పద్ధతి లో ఎంపిక



**హనుమకొండ ఏప్రిల్ 29(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో రెన్యువల్ కాకుండా మిగిలిన నాలుగు 2బీ బార్ లకు సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్ గాను వచ్చిన 491 దరఖాస్తు అభ్యర్థుల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా నాలుగింటిని మంగళవారం ఎంపిక చేశారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వచ్చిన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో నాలుగు బార్ లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య డ్రా తీశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి

**–బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి...**



**వరంగల్ ఏప్రిల్ 29(మనవార్త ప్రతినిధి):** వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితి లో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించిన మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయం గా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీయగా.ఆ వృద్ధురాలు బదులిస్తూ తన పేరు వేల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వేల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించడం జరిగిందని, కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్ధల వల్ల వేరు గా ఉంటున్నారనీ, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువు కోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించి మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం..



**–ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**–కోనరావుపేట మండలం నిజామాబాద్ లో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న విప్, కలెక్టర్..**

**వేములవాడ , ఏప్రిల్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

భూ భారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును కోనరావుపేట మండలం నిజామాబాద్ లో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. భూ భారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రుల సమక్షంలో చట్ట ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కని వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు.గతంలో అసైన్ మెంట్ కమిటీ ఉండేదని, ధరణి చట్టం తో దానిని తొలగించారని వివరించారు. ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొనిందించారని విమర్శించారు. తాత ముత్తాతలు కొన్న భూమిలును ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదురుకొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది తమ ప్రభుత్వమని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,500 సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కల ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని కార్యక్రమలను అమలు చేసుకోవాలి త్వరలోనే వాటిని అమలు చేసుకుందామని,యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు. దీని ద్వార సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఎల్లయ్య, తహసిల్దార్ వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య..**

**హనుమకొండ ఏప్రిల్ 29(మనవార్త ప్రతినిధి):** భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లోని సాయిరాం గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు ఆర్డీవో, తహసిల్దార్ వివరించారు.ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పాల్గొన్నరైతులు, ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ముద్రించిన కరపత్రాలను చదివి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కొద్ది రోజుల్లోనే ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు.రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునేందుకు భూభారతి చట్టం ద్వారా అవకాశం ఉ ందన్నారు. తప్పుగా ఏవైనా పాస్ బుక్కులు ఇచ్చినట్లయితే వాటిని క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు.వచ్చే ఏప్రిల్ వరకు పహాణీల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. భూభారతి చట్టంలో ముఖ్యమైన అంశం అప్పిలు వ్యవస్థ అని పేర్కొన్నారు.భూ సమస్యలు ఉన్నట్లయితే వాటిపై అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు.90% భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు.15 రోజుల్లో భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.భూభారతి చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన నడికూడ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, హరీష్, ఊమిక కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా భూభారతి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**నార్సింగి(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 29**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారుల నుంచి కాపాడి, గిట్టుబాటు ధర అందించడం, రైతులకు ఇబ్బందుల నుంచి కాపాడడం కోసమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మడూర్ సహకారం సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నార్సింగి మండల పరిధిలోని శేరిపల్లి లో పీ.ఏ.సీ.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మడూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోరిక మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు దళారులను మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని వారు సూచించారు ఏ గ్రేడ్ రకానికి 2320 బి గ్రేడ్ రకానికి 2300 క్వింటాలకు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీఈఓ కృష్ణ, కార్యదర్శి నాగరాజు, డైరెక్టర్ రమేష్, మాజీ సర్పంచులు చేప్యాల మల్లేశం, తాళ్ళ కృష్ణా గౌడ్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, గ్రామస్తులు లక్ష్మీ నరసింహులు, రమేష్ యాదవ్, ఇండ్ల శ్రీనివాస్, గొండా స్వామి యాదవ్, కందరి శ్రీనివాస్, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి ఏప్రిల్ 29(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65, 66వ డివిజన్ల మరియు హసన్పర్తి మండల పరిధిలో గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 63 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ సుమారు 23లక్షల 03వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు అయ్యాల రామిరెడ్డి, కనపర్తి కిరణ్ మరియు డివిజన్ల మరియు హసన్పర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జనసమితి లక్ష్యం...




**–టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు..**

**శంకరపట్నం:ఎప్రిల్ 29(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి,సామాజిక న్యాయమే తెలంగాణ జన సమితి లక్ష్యం అని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. టీజెఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో టీజేఎస్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ మోరె గణేష్ తో కలిసి మంగళవారం ఉచిత అంబలి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ప్రజల కోసం, ప్రగతి కోసం,టీజేఎస్ పార్టీ ఏర్పడిందని,రాష్ట్ర ఏర్పాటు ఫలాలు ప్రజలందరికీ దక్కడానికి రాజ్యాంగంలో పొందుపర్చబడ్డ రాజకీయ, ఆర్థిక,సామాజిక సమానత్వం కోసం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో అలుపెరుగని కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మోరె గణేష్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అడక్ కమిటీపార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్,యువజన సమితి జిల్లా నాయకులు నెలవేణి రమేష్,రజక సంఘం మానకొండూర్ నియోజకవర్గం ఇన్చార్జి నాంపెల్లి శంకరయ్య, సామాజిక కార్యకర్త మవూనూరు గణేష్,గాజుల శ్యామ్,దాసారపు శివసాయి, కోరపల్లి శివప్రసాద్, అంతడుపుల తిరుపతి, ఆశా వర్కర్ జహేదా బేగం తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన డిప్యూటీ ఆర్ఎం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నూతనంగా డిప్యూటీ ఆర్ ఎం గా భాధ్యతలు తీసుకొన్న సుచరిత , మంగళవారం రోజు యాదగిరిగుట్ట వెళుతూ మార్గమధ్యంలోని భువనగిరి బస్ స్టేషన్ ను సందర్శించారు. ప్రయాణికులను అడిగి సమస్యలను తెలుసు కున్నారు. ముఖ్యంగా గజ్వేల్ ప్లాట్ ఫాం పక్కన గల మహిళల టాయ్లెట్స్ కు వెళ్ళే దారిని వెంటనే మరమ్మతులు చేయించాలని , బస్టాండ్ లోని వాటర్ ట్యాంక్ ను వెంటనే శుభ్రం చేయాలని స్టేషన్ మేనేజర్ వెంకటయ్యను ఆదేశించారు. బస్టాండ్ లోని పలు దుకాణాలు సందర్శించి ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరకు అమ్మ రాదని అన్నారు. బస్టాండ్ లో ఉన్న క్యాంటీన్ లో కూరగాయలను శుభ్రంగా కడిగి వండాలని , పరి సరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని హెూటల్ యాజమాన్యంను ఆదేశించారు. ఆర్టీసీ బస్సుల కొరతను , ప్రయాణికుల సమస్యలను , టాయ్లెట్ల పరిశుభ్రత గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్టీసీ బస్ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య , కంట్రోలర్ సోమరాజు , యాదగిరిగుట్ట టిఐ– 2 శ్రీనివాస్ , మణికంఠ , సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళ వారం రోజు తుర్కపల్లి మండలంలోని పెద్ద తండా గ్రామంలో పర్యటించి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోవడంతో కలెక్టర్ తుర్కపల్లి ప్యాక్స్ సిఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వెంటనే హమాలీ లను తీసుకుని తేమ వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు.

# పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో మజ్జిగ పంపి



**–మజ్జిగ వంపిణీ చేసేందుకు వెంకటేష్ అనే రైతు ముందుకు రావడం అభినందనీయం..**

**–తోటి రైతులు రైతు వెంకటేష్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలి..**

**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి రైతులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు రైతులకు మజ్జిగ పంపిణీ చేసేందుకు ఆదర్శ రైతు వెంకటేష్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. వేసవి కాలంలో రైతులకు వడదెబ్బ కొట్టకుండా మజ్జిగ ఉపయోగ పడుతుందన్నారు. తోటి రైతులు రైతు వెంకటేష్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలన్నారు.ఈ సందర్భంగా ఆదర్శంగా నిలిచిన రైతు వెంకటేష్ ను అభినందిస్తూ వెంకటేష్ తో పాటు అతని తండ్రి అంజయ్య ని కలిపి కలెక్టర్ సన్మానించారు. ఎండాకాలంలో రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలంటే తోటి రైతుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు ధాన్యం దగ్గరే ఉండి ధాన్యాన్ని చూసుకుంటారని రైతులు బయటికి వెళ్లే పరిస్థితి ఉండదని , అందుకోసం వేడిని తట్టుకునేలా మజ్జిగ ద్రావణం అవసరమన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నీడ , చల్లని మంచి నీరు , ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి రైతుల కోసం ప్రత్యేకంగా మజ్జిగ అందించి వారి దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం...



**–కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డులో గల న్యూ దీప్తి హెూటల్ లో మంగళవారం రోజు మధ్యాహ్నం జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముందు కాశ్మీర్లో ఉగ్రవాద చేతుల్లో మరణించిన వారికి ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సమేల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు బండ్రు శోభారాణి , జిల్లా ఇన్చార్జి సంధ్యారెడ్డి , జిల్లా మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి నారాయణరెడ్డి , భువనగిరి ఆలేరు నియోజకవర్గల సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**–హాజరైన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన అనంతరం పల్లె పహాడ్ గ్రామ స్టేజి నుండి బాబుల నాయక్ తండా మీదుగా పర్రె బాయి తండా వరకు కోటి 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ బీటీ రోడ్డు పనులు ప్రారంభించడంతో గిరిజన తండా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేసిందని , ప్రతి గిరిజన గ్రామాన్ని గ్రామ పంచాయతీగా గుర్తించి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన మంత్రి పొంగులేటి, కొండా సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు జిల్లా కలెక్టర్, కమీషనర్, మేయర్



**వరంగల్ ఏప్రిల్ 29(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బి.ఆర్ నగర్ నందు సన్న బియ్యం లబ్ధిదారుల గృహంలో రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు.పేదల కడుపు నింపేందుకే పకడ్బందీగా సన్న బియ్యం పంపిణీ అమలు.సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి.అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర అటవీ ,దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే కుటుంబ సభ్యులతో తో కలిసి భోజనం చేశారు.

# రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సు...




**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ధరణి ద్వారా రైతులు నష్ట పోయారని , నమ్ముకున్న భూమికి కనీసం రక్షణ కూడా లేకుండా పోయిందని ఆవేదన పొందుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టి అన్యాయం జరిగిన అన్నదాతలకు తగిన న్యాయం చేకూర్చాలని , సత్వర పరిష్కారం చూపాలని భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. మంగళ వారం రోజు తుర్కపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సు చేపట్టగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి అవగాహన సదస్సు లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ధరణి ద్వారా ఇబ్బందులు పడ్డారని , కోర్టుల చుట్టూ తిరిగి సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోయారని , సమస్యలు తీరని విధంగా ధరణి ఉండేదని , ఇప్పుడు రాష్ట్ర ముఖ్య మంత్రి రైతుల మీద ఉన్న ప్రత్యేక అభిమానంతో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవద్దని మేధావులతో కలిసి ఆలోచించి సుదీర్ఘకాలంలో రైతుకు మేలు చేసే విధంగా భూ భారతి ( ఆర్ ఓ ఆర్ చట్టం) రూపొందించారన్నారు.భూ సమస్యల పరిష్కారం రెండు అంచెల వ్యవధిలో భూ యజమానులకు సానుకూలంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తొలుత తహసిల్దార్ దరఖాస్తు స్వీకరించి ఆర్డిఓ స్థాయిలో పరిష్కరిస్తారన్నారు అప్పటికీ పరిష్కారం కాని నేపథ్యంలో కలెక్టర్ ద్వారా న్యాయం జరుగుతుందని న్యాయం జరగని పక్షంలో అపీల్ వ్యవస్థను కీలకంగా వినియోగించు కోవచ్చునన్నారు. గతంలో పోల్చుకుంటే భూ రికార్డుల తప్పుల సవరణ , రిజిస్ట్రేషన్ , మ్యూటేషన్ , వారసత్వం తదితర మార్గాల ద్వారా సులభతరంగా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయి అన్నారు. సాదా బైనామాల క్రమ బద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడానికి భూ భారత చట్టంలో సరైన మార్గదర్శకాలు ఉన్నా ఏయన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని , రెవెన్యూ శాఖ సిబ్బందికి రానున్న రోజుల్లో మీ గ్రామాలలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు , ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి , ఎమ్మార్వో దేశ్య నాయక్ , సంబందిత అధికారులు , ప్రజా ప్రతినిధులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**–జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు (అక్షయ తృతీయ) రోజున ఉదయం 10 గంటలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొంటున్నందున వెనుకబడిన తరగతులతో పాటు ఇతర కుల సంఘాల నాయకులు , ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పహల్గామ్ మృతులకు కొవ్వొత్తులతో నివాళి..



**ఇల్లందకుంట,ఏప్రిల్ 29( మన వార్త ప్రతినిధి):**
జమ్ముకాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో భారత సామాన్య పౌరులపై జరిగిన దాడికి వ్యతిరేకంగా బీసీ సంక్షేమ సంఘం ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడి పిరికిపంద చర్యగా భావిస్తున్నాం, పహల్గాం ఉగ్రవాద దాడి మానవత్వంపై చేసిన దాడి అని,మానవుల రూపంలో ఉన్న మృగాలు చేసిన దాడి అని, ఈ పాశవిక దాడినీ తీవ్రంగా ఖండిస్తునామన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆ ఉగ్రవాద మూకలను వెంటనే గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కి తగిన బుద్ధి చెప్పాలని, కేంద్రం ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత పౌరులంతా ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డి గోవర్ధన్, పెద్ది కుమార్, అన్నం ప్రవీణ్, గైకోటి రాజు, గందం రవీందర్, పుట్ట శ్రవణ్, రాజేష్, ప్రవీణ్, ఎర్రబాటి శ్రీవకృష్ణ, నికిల్, హరికృష్ణ, సదానందం, నరసయ్య, సాయి, వీరన్న, కారింగుల రాజేందర్, తోడేటి మధుకర్, జంపాల రితీష్, మల్లేష్, ఆరెల్లి కొమురయ్య, దార రవీందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడులో మహిళల నిరసన..



**జమ్మికుంట/ఇల్లంతకుంట,ఏప్రిల్ 29( మన వార్త ప్రతినిధి):**
ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని నీళ్ల ట్యాంక్ ఎక్కిన మహిళలు.హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరుగుతున్నాయంటూ హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో మహిళలు రోడ్డుపై ధర్నాకు దిగారు. కొందరు మహిళలు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ నాయకులు పైసలకు అమ్ముకుంటున్నారంటూ తీవ్రంగా మండిపడ్డారు.ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు త్రైమాసిక పురస్కారాలు




**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
నల్లగొండ రీజియన్ లోని ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు "త్రైమాసిక ప్రగతి చక్ర పురస్కారాలను" మంగళవారం రోజు యాదగిరిగుట్ట డిపోలో అందజేశారు. ఈ సందర్భంగా నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాని రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ రీజియన్ లోని 7 డిపోలకు చెందిన ఉత్తమ ఉద్యోగులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి అందించే ప్రోత్సాకాలను ఈసారి యాదగిరిగుట్ట డిపోలో అందజేస్తున్నామన్నారు. ఈ త్రైమాసికం లో అత్యధిక ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ డ్రైవర్ , కండక్టర్ , మెకానిక్ , మరియు గ్యారేజీ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించి , నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఓ) సుచరిత , డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఎం) , యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీ కృష్ణ తోపాటు అన్ని డిపోలకు చెందిన డిపో మేనేజర్ లు అసిస్టెంట్ మేనేజర్లు మరియు డిపోల ఉద్యోగులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి...




**వేములవాడ,ఏప్రిల్ 29 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలోని బైసరన్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన బెట్టుకున్న ఉగ్రవాదుల దుశ్చర్యను వేములవాడ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం(టియుడబ్ల్యూజే హెచ్ - 143) తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్య అని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ అన్నారు.ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీక్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు ప్రెస్ క్లబ్ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని అన్నారు.ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి, మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.జమ్మూ కాశ్మీర్ లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, కార్యవర్గ సభ్యులు జిల్లా రమేష్, చౌటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, షబ్బీర్, వేణు,షేక్ రియాజ్, బండి హరీష్, జబ్బార్, జునైద్, శ్యామ్, ఆసిమొద్దీన్, నయీమ్, ఎంఏ.ఇమ్రాన్, ప్రసాద్, ఫాహద్, సోహెల్, షోయబ్, సంతోష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత జయంతి వేడుకలు



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి,ఏప్రిల్29, మనవార్త.**
తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని,ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీళ్ల కోసం ఫ్లోరైడ్ సమస్య, వ్యభిచార నిర్మూలన కోసం,సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు 17 ముక్కలుచేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, తంగల్లపల్లి రవికుమార్,బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్,ర్యాకాల రమేష్ యాదవ్, బాలన్న, కైరంకొండ వెంకటేష్ , బీసుకుంట్ల సత్యనారాయణ, సబర్కర్ వెంకన్న, కూర శివ,పర్వతి దశరథ యాదవ్, రంజిత్ యాదవ్, ముత్తు, మధుకర్ యాదవ్,పుట్ట శివ యాదవ్,భాగ్యరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ ముందు హాజరైన ఎల్.బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, ఏప్రిల్ 29, మనవార్త.**
హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సుధీర్ రెడ్డి. సుధీర్ రెడ్డి వ్యాఖ్యలపై మహిళా కమిషన్ ను ఆశ్రయించి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్. మహిళా కమిషన్ నోటీసులతో చైర్మన్ నేరెళ్ళ శారద ముందు హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.కమిషన్ కు రాతపూర్వక వివరణ సమర్పించిన సుధీర్ రెడ్డి. మహిళల పట్ల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉపయోగించిన భాషను సీరియస్ గా తీసుకున్న మహిళా కమిషన్. సుధీర్ రెడ్డికి ప్రశ్నల వర్షం కురుపించిన మహిళా కమిషన్. సుధీర్ రెడ్డి రాత పూర్వక వివరణ పై తదుపరి చర్యలు తీసుకోనున్న మహిళా కమిషన్.